గాంధీ గ్రామ స్వరాజ్యాన్ని ఆచరణలోకి తెచ్చిన సీఎం జగన్

గాంధీ జయంతి సభలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: అహింస అనే ఆయుధంతో భారతదేశానికి స్వాతంత్య్రాన్ని తీసుకొచ్చిన గాంధీజీ మార్గాన్ని, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన గాంధీజయంతి జరిగిన వేడుకలో ఎమ్మెల్యే శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గాంధీ చౌక్‌లోని గాంధీజీ కాంస్య విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యాన్ని ఆచరణలోకి తీసుకొచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని చెప్పారు. యుద్ధాలు, ఉద్యమాలు అంటూ దేశాలు తలపడుతున్న నేటి కాలంలో, నెత్తురు చిందించకుండా యుద్ధాలు చేయకుండా కేవలం అహింసతోనే విజయాన్ని సాధించిన మహాత్ముని ఆదర్శప్రాయుడని తెలిపారు.

గాంధీ మార్గంలో అనుకున్నది సాధించవచ్చనే విషయాన్ని ఆయన వారసులుగా అందరం లోకానికి చాటాలని చెప్పారు. బాపూజీ నేర్పిన అహింసామార్గం, శాంతి, సత్యమేవ జయతే అంశాల్ని పాటిద్దామని సూచించారు. నేటి యువతరానికి ఆ సందేశాన్ని అందిద్దామని చెప్పారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం కో–ఆర్డినేటర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ–1 అధ్యక్షుడు మద్దాలి శేషాచలం, పట్టణ–2 అధ్యక్షుడు షేక్ దుబాయ్‌బాబు, తెనాలి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భాస్కరుని శ్రీనివాసరావు, కొన్నిలిపల్లి గోవిందు సాయిపరమేశ్వర్, దాసరి వీరవసంతరావు, కొల్లా సుదర్శనరావు, చుండూరు సాయి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కక్కుల ముక్కేశ్వరరావు (వాసు), తాడిబోయిన రమేష్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, కకరి హరీష్, గుంటూరు కృష్ణ, నిరిక్కషు, కాళిదాసు వెంకటేశ్వరరావు, కోలా వాసు పాల్గొన్నారు.

హిందీ భాషతో వ్యక్తిత్వ వికాసం

తెనాలి: జాతీయ భాష హిందీని అభ్యసిస్తే వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని ప్రముఖ హిందీ భాషా ప్రచారకుడు, విశాఖపట్నానికి చెందిన డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. మాతృభాషను కాపాడుకుంటూ హిందీని నేర్చుకుంటే బహుళ ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. స్థానిక కొత్తపేటలోని హిందీ ప్రేమీ మండలి మహా విద్యాలయంలో సోమవారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రేమీ మండలి అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి అధ్యక్షత వహించారు. హిందీ భాషా వ్యాప్తికి విశేష కృషి చేస్తున్న విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కాలేజీ హిందీ విభాగాధిపతి డాక్టర్ పిశుపాటి కామేశ్వరి జయలక్ష్మి, గుంటూరు కేంద్రీయ విద్యాలయం విశ్రాంత హిందీ అధ్యాపకుడు సుగ్గుల గిరిధరరావు కులపతి బోయపాటి నాగేశ్వరరావు–సువర్ణాదేవి గురుదంపతి గురుపీఠ పురస్కారాల్ని ప్రదానం చేశారు. నగదు పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. హిందీ భాష ప్రచారంలో వీరు చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందించినట్టు నిర్వాహకులు వెల్లడించారు. సభాధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ హిందీ భాషా వ్యాప్తికి దశాబ్దాలుగా ప్రేమీమండలి చేస్తున్న సేవల్ని వివరించారు. 20వ శతాబ్దంలో అవతరించిన మహాత్ముగాంధీ ఆదర్శాలను వివరించారు. ప్రేమీ మండలిని ఉన్నతికి కృషిచేసి, ఎందరో హిందీ పండితుల్ని తీర్చిదిద్దిన బోయపాటి దంపతులతో తనకు గల అనుబంధాన్ని వివరించారు. సత్కార గ్రహీతలైన డాక్టర్ జయలక్ష్మి, గిరిధరరావు బోయపాటి గురుదంపతులతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యదర్శి డాక్టర్ ఈలపాటి శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు. తొలుత పావన దేశభక్తి గేయాల్ని ఆలపించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని డాక్టర్ శ్రీనివాసరావు, కృష్ణారి, డాక్టర్ ఆదయ పర్యవేక్షించారు.

దేశానికి గాంధీ సేవలు శ్లాఘనీయం

కొల్లిపర: మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

◆ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి ఎంపీపీ భీమవరపు పద్మావతి, భీమవరపు సంజీవరెడ్డి, ఎంపీడీవో వి.విజయలక్ష్మి, రెవెన్యూ అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

◆ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్.ఐ ఆర్ రవీంద్రారెడ్డి, సిబ్బందితో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ దేశానికి చేసిన సేవలు గురించి పలువురు కొనియాడారు.

◆ కొల్లిపరలోని ప్రధాన కూడలిలో ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ ఆధ్వర్యంలో ఎస్‌వి రవీంద్రారెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ జీవిత చరిత్ర గురించి వివరించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సోమిశెట్టి సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మునగాల రామలక్ష్మణరావు, సురేష్‌కుమార్, చుండూరు వెంకటరత్నం, మునగాల శేషువెంకట్రావు, హరిష్, క్రాంతి, నవీన్, మహిళా కమిటీ సభ్యులు చుండూరు పద్మావతి, కోట శాంత కుమారి, వాసవీ క్లబ్ అధ్యక్షురాలు చుండూరు సావిత్రి, నాలం తులసమ్మ, మునగాల వరలక్ష్మి, సుభద్ర, భ్రమరాంబ, ఇందుమతి పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్‌లో వేడుకలు

తెనాలి: కొత్తపేటలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. సంఘ సహాధ్యక్షుడు గరికపాటి సుబ్బారావు అధ్యక్షత వహించిన సభలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిద్దరి జీవిత విశేషాల గురించి మాతంగి సత్యనారాయణ, బేతాళ ప్రసాద్, అజ్జర్ అలీ, కొండవీటి రామారావు, లక్ష్మణరావు, గంటయ్య, రమేష్‌బాబు, వేములపల్లి సుజన, సూర్యప్రకాశరావు మాట్లాడారు. కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి బొమ్మదేవర వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

శాంతి, సహనమే మహాత్ముని మార్గం

తెనాలి రూరల్: శాంతి, సహనమే మహాత్ముని మార్గమమని తహసీల్దార్ కె. రవిబాబు పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని తెనాలి తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిబ్బందితో కలసి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రపంచానికి అహింసా విధానాన్ని తెలియజేసిన గాంధీ మార్గం అనుసరణీయమన్నారు. కోపతాపాల కారణంగా సమాజంలో అనేకులు జీవితాలను పాడు చేసుకుంటున్నారని, గాంధీ సూచించినట్టు శాంతి, సంయమనంతో జీవించాలని సూచించారు. గాంధీ చూపిన మార్గంలో పయనించాలని సిబ్బందికి సూచించారు.

మహాత్ముడి బోధనలే మార్గదర్శకం

తెనాలి అర్బన్: మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ వెంకట్, జలందర్ పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని ఐతానగర్‌లోని ఎన్‌ఎస్‌ఎస్‌ఎం హైస్కూల్, 22వ ఆంధ్ర బెటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తుల్లో ముఖ్యులు గాంధీని కొనియాడారు. అహింస సిద్ధాంతాన్ని ఆచరిస్తూ ఉద్యమాన్ని నడిపారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పి.ఉమ, నఫీరా, మారుతి, బద్రీ, అఖిల, ఎన్‌సీసీ విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

◆ గాంధీ జయంతిని పురస్కరించుకుని బీసీ నవజ్యోతి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్ వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడిబోయిన గంగాయాదవ్, నాయకులు భీష్మ పాములు, నల్లగొర్ల గంగాదేవి, ఎం.రమణ, శ్రీను, లక్ష్మి, పి.యలమంద పాల్గొన్నారు.

◆ గాంధీ జయంతిని బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గ అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీచౌక్‌లో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా వైద్యశాలలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.మణికంఠ, శాంతి ప్రసాద్, సురేంద్ర, రాజశేఖర్, శ్రీనివాస్, ఆనంద్, చరిష్మా, సుబ్బారావు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శివకుమార్, ఆర్యవైశ్య నేతలు, వైఎస్సార్ సీపీ నాయకులు


కొల్లిపరలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎస్‌వి రవీంద్రారెడ్డి, ఆర్యవైశ్య సంఘం పెద్దలు


తైక్వాండో క్రీడాకారులతో రోటరీ క్లబ్ బాధ్యులు


గిరిధరరావు, డాక్టర్ కామేశ్వరి జయలక్ష్మికి గురుపీఠ పురస్కారాల ప్రదానం


గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రవిబాబు, సిబ్బంది


నివాళులర్పిస్తున్న పెన్షనర్స్ అసోసియేషన్ సంఘ నేతలు


ర్యాలీలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్‌ఎం హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గంగాయాదవ్ తదితరులు


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు తదితరులు

గాంధీజీ చూపిన బాట నేటికీ ఆదర్శనీయం

తెనాలి: నా జీవితమే.. నా సందేశం అని చాటిన గాంధీజీ చూపిన బాట నేటికీ ఆదర్శమని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అధ్యక్షుడు పావులూరి రాంబాబు అన్నారు. సత్యాన్ని మాట్లాడటే అదే మనల్ని కాపాడుతుందని, అహింసతో ఏదైనా సాధించవచ్చని చెప్పారు. రోటరీ క్లబ్ కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇదే వేదికపై ఇటీవల జిల్లాస్థాయి తైక్వాండో పోటీల్లో ఏడు బంగారు పతకాలు, మూడు కాంస్య పతకాల్ని సాధించిన డాన్ తైక్వాండో అసోసియేషన్ క్రీడాకారుల్ని సత్కరించారు. వివిధ విభాగాల్లో బంగారు పతకాల్ని సాధించిన బండారు భవ్యశ్రీ, బండారు నాగఋత్విక్, దాసరి కౌశిక్ సాయిదుర్గేష్, బి.వరణ్, యార్లగడ్డ ఈశ్వర్, దాసరి బిందుమాధవి, దాసరి దేవిప్రియ, కాంస్య పతకాల్ని సాధించిన గడ్డిపాటి గౌతమ్, బి.లోకేష్, ఎం.సంతోష్, కోచ్ దానేశ్వరరావులను సత్కరించారు. రోటరీ క్లబ్ డిస్ట్రిక్ మాజీ అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటరత్నం, కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, ఈదర వెంకట పూర్ణచంద్, జి.వి.నారాయణ, బాలకృష్ణ పాల్గొన్నారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

తుమ్మలూరు(కొల్లిపర): మండలంలోని తుమ్మలూరు గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం ఉదయం 9గంటల నుంచి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో వి.విజయలక్ష్మి తెలిపారు. ఆమె సోమవారం మాట్లాడుతూ సర్వేలో ముందుగా గుర్తించిన రోగులు మాత్రమే వైద్య శిబిరానికి వచ్చి, ఏడు రకాల పరీక్షలు చేయించుకొని, ఉచితంగా మందులు తీసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శివకుమార్ శిబిరాన్ని ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.

పేదలకు అన్నదానం



తెనాలి అర్బన్: గాంధీ జయంతిని పురస్కరించుకుని వినాయకపురం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీ శివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జొన్నాదుల నరసింహారావు, నాయకులు ఈపూరి సుబ్బారెడ్డి, పూర్ణచంద్రరావు, జి.రాంబాబు, భాస్కరరావు, చెన్ను శ్రీనివాసరావు, ఎ.సాంబశివరావు, కేంద్రం నిర్వాహకులు కుర్రా శ్రీను పాల్గొన్నారు.

పేదలకు చీరలు, దుప్పట్ల పంపిణీ



తెనాలి అర్బన్: డాక్టర్ నోవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహేంద్రకాలనీలోని 200మంది పేదలకు చీరలు, దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నోవా ఆజయ్, డాక్టర్ కె.రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి ఆర్థిక సాయం



తెనాలి అర్బన్: పులివర్తి పార్వతీ జయంతిని పురస్కరించుకుని కొల్లాకాల వీధిలోని మహాత్మా గాంధీ వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులకు మిఠాయిలు, పండ్లు, భోజనాలు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ నిర్మాణానికి రూ.20వేల నగదును ఆమె భర్త పులివర్తి వీరబ్రహ్మం నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో రాజు, వై.కోటేశ్వరరావు, నాగభూషణం, రవి, సాంబయ్య, సీతారామయ్య పాల్గొన్నారు.

కారాగారాలు పరివర్తన శాలలు

న్యాయమూర్తి జె. శ్రీనీత



తెనాలి రూరల్: కారాగారాలు పరివర్తన శాలలని, క్షణికావేశంతో తొందరపాటు తనంతో చేసిన తప్పుల్ని సరిదిద్దుకోవడానికి వాటిని ఉపయోగించుకోవాలని రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జె.శ్రీనీత పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సోమవారం తెనాలి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.మాలతి ఆదేశాల మేరకు స్థానిక సబ్ జైలులో ఖైదీలకు న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. న్యాయమూర్తి శ్రీనీత మాట్లాడుతూ ఖైదీలకు కొన్ని హక్కులు, విధులు ఉన్నాయని, వాటిని సక్రమంగా నిర్వర్తిస్తే వర్ధిల్లుతారని చెప్పారు. కోపతాపాలు, విద్వేషాల్ని జయిస్తే స్వేచ్ఛగా, స్వతంత్రంగా సమసమాజంలో గౌరవంగా జీవనం సాగించవచ్చని పేర్కొన్నారు. కారాగారంలోకి వెళ్లి నేరాల్ని ఖైదీలుగా వచ్చే వారు సత్ప్రవర్తనతో కూడిన జీవనం సాగించాలని, విడుదలై బయటకు వెళ్లే నాటికి మంచి మనిషిగా మారాలని సూచించారు. తోటి ఖైదీలతో సోదరభావంతో మెలగాలని, జాతి, కుల, మత విభేదాలు చూడకుండా వారితో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. ముందుగా సబ్ జైలు ఆవరణలో ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఖైదీలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు, పండ్లు, ప్లేట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మండలపు వేణుగోపాలరావు, కంచర్ల చంద్రశేఖర్, న్యాయవాదులు ఆచార్య కోకిల్, మహేష్, జైలు సూపరింటెండెంట్ కృష్ణారావు, మండల న్యాయ సేవా సంస్థ సిబ్బంది సరళ, యర్రంశెట్టి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతే పనితీరుకు ప్రామాణికం

పారిశుద్ధ్య కార్మికుల సత్కార సభలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్


పారిశుద్ధ్య కార్మికుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: పట్టణంలోని వీధులు పరిశుభ్రంగా ఉన్నపుడే మున్సిపాలిటీ పనితీరు బాగున్నట్టుగా ప్రజలు భావిస్తారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అభిప్రాయపడ్డారు. రోడ్లంతా శుభ్రంగా ఉన్నా, ఎక్కడైనా చెత్త కనిపిస్తే ప్రజలు అసౌకర్యంగా భావిస్తారని చెప్పారు. ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛత హి సేవలో భాగంగా సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఏర్పాటైన సభకు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు అధ్యక్షత వహించారు. మున్సిపాలిటీలోని పారిశుద్ధ్య కార్మికులు, ముగ్గురు ఆర్పీలు, ఎన్‌సీసీ అధికారి బెల్లంకొండ వెంకట్‌ను ఎమ్మెల్యే శివకుమార్ సత్కరించి, ప్రశంసాపత్రాల్ని బహూకరించారు. పారిశుద్ధ్య కార్మికుల పనితీరును ఆయన అభినందించారు. ముఖ్యంగా కరోనా కాలంలో కార్మికులు ప్రాణాల్ని పణంగా పెట్టి విధులు నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ఎవరి వృత్తిలో వారు సమర్థంగా పనిచేసినపుడే రాణిస్తారని సూచించారు. పారిశుద్ధ్య పనులు రోజూ చేస్తున్నా, శెలవు రోజున వారి ఇంటి ఎదుట చెత్త కనిపిస్తే పారులు అసహనం వెలుబుచ్చారని చెప్పారు. నిర్ణయించిన సమయాల్లోనే పారిశుద్ధ్య పనులు పూర్తి చేయగలిగితే ఆలాంటి పరిస్థితులు ఉండవని తెలిపారు. ప్రజల్లో చైతన్యం పెరిగిందని, వారి మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలని సూచించారు. అప్పుడే మున్సిపాలిటీకి మంచి పేరొస్తుందని చెప్పారు. సభలో పారిశుద్ధ్య కార్మికులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలతో స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ముందుగా మున్సిపాలిటీ ఆవరణలో ఆర్పీలు నిర్వహించిన ముగ్గుల పోటీల్ని తిలకించారు. మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, కౌన్సిలర్ షేక్ దుబాయ్‌బాబు, యాతాటి అనిల్, వైఎస్సార్ సీపీ నాయకులు తాడిబోయిన రమేష్, కక్కుల ముక్కేశ్వరరావు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ అధికారుల స్వచ్ఛత సేవ



తెనాలి: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు భారతీయ స్టేట్‌బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం అధికారి ఎలీశంరాజ్ ప్రసాద్ నేతృత్వంలో బ్యాంకు ఉద్యోగులు సోమవారం స్వచ్ఛత హి సేవలో పాల్గొన్నారు. తెనాలి ప్రాంత ఎస్‌బీఐ శాఖాధికారులు, సిబ్బంది, విశ్రాంత అధికారులు దినచర్యలోని సత్యనారాయణ పార్కును పరిశుభ్రం చేశారు. మూడు పెద్ద డస్ట్‌బిన్లను పార్కుకు బహూకరించారు. బ్యాంకు రీజినల్ మేనేజర్ సోరి ప్రసాద్ మాట్లాడుతూ భారతీయ స్టేట్‌బ్యాంక్ వ్యాపార కార్యక్రమాలతో పాటుగా సమాజ అభివృద్ధి కార్యక్రమాల్ని చేపడుతోందని చెప్పారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ పవన్‌కుమార్, భరద్వాజ్, శ్రీనివాసు, బ్యాంక్ అధికారులు కోలర్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాసు, వెంకటరమణ, హరికాంత్, రావిపాటి ప్రేమ్‌కుమార్, సిబ్బంది కృష్ణ, మణికంఠ, నాగరాజు, వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ కన్సల్టెంట్ సాయి లక్ష్మారాజు పాల్గొన్నారు.

బాల్యం నుంచే నైతిక విలువలపై అవగాహన

- మానవత స్వచ్ఛంద సంస్థ సర్వసభ్య సమావేశంలో నిర్ణయం
- ఇద్దరు ప్రతిభావంతులైన యువతీ, యువకులకు సత్కారం

తెనాలి: బాల్యం నుంచే నైతికత, మానవీయ విలువలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాల నిర్వహణకు మానవత స్వచ్ఛంద సంస్థ నిర్ణయించింది. గాంధీ జయంతి రోజున స్థానిక ఏఎస్‌ఎన్ డిగ్రీ కాలేజ్ లైబ్రరీ హాలులో ఏర్పాటైన సమావేశానికి సంస్థ చైర్మన్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ అధ్యక్షత వహించారు. పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు నైతిక ప్రవర్తన అంశాలపై అవగాహన కల్పించాలని నిర్ణయించామని చెప్పారు. నమూనాగా చేపట్టిన నదస్సుల విజయవంతమైనట్టు పేర్కొన్నారు. యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ మరో ప్రాధాన్యత అంశంగా తీసుకుంటున్నట్టు చెప్పారు. గత నెలలో మూడు ఉదాత్తమైన సేవా కార్యక్రమాల్ని నిర్వహించినట్టు చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుల్ని వారి నివాస గృహాల్లో సత్కరించడం, శారద సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత జామ మొక్కల పంపిణీలో భాగస్వామ్యం, స్వచ్ఛత హి సేవలో భాగంగా మున్సిపాలిటీ చేపట్టిన ఐలమ్మ రజకచెరువు పార్కు పరిశుభ్రతలో పాలుపంచుకున్నట్టు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న ఏఎస్‌ఎన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఇద్దరు ప్రతిభావంతులకు సత్కారం

21 ఏళ్లకే సీఏ పూర్తిచేసి, చార్టర్డ్ ఎకౌంటెంట్‌గా బాధ్యతలు చేపట్టిన భట్టిప్రోలు మండలం ఐలవరానికి చెందిన కొమ్మినేని భార్గవ మణిచంద్రను సత్కరించారు. సీఏ మెయిన్స్‌ను తొలి ప్రయత్నంలోనే పూర్తిచేసిన భార్గవ ప్రతిభను కొనియాడారు. ఇంటర్‌లోనే పవర్ లిఫ్టింగ్‌లో సాధన చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాల్ని సాధించిన కొలకలూరుకు చెందిన జ్ఞానం నాగదివ్యను ఇదే వేదికపై సత్కరించారు. వీరిద్దరూ ఉన్నత స్థాయికి ఎదిగి, ఎందరికో తీర్చిదిద్దాలన్న ఆకాంక్షను వక్తలు వెలిబుచ్చారు. సంస్థ కో–చైర్మన్ డాక్టర్ డి.శారద మాట్లాడుతూ స్వచ్ఛంద సేవను ఎవరికి వారు ఆత్మసంతృప్తి కోసం ఒక బాధ్యతగా చేపట్టాలని అభిప్రాయపడ్డారు. చేసిన సేవ పూర్తి ఫలాన్ని ఇవ్వకపోవడం ఒక్కోసారి నిరాశను కలిగించినా, సమాజం కోసం బాధ్యతగా కొనసాగిస్తున్నట్టు చెప్పారు. కార్యదర్శి తన్నీరు శ్రీనివాసబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ కృషిలో భాగంగా సంస్థ తరఫున కొత్తగా 3 వేల వరకు చేతిసంచుల పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ నెలలో వీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు కళ్యాణి, కార్యవర్గ సభ్యులు డాక్టర్ జి.నాగేశ్వరరావు, డి.వి.సోమయాజుర్ల మాట్లాడారు. కొత్త సభ్యులు పరిచయం చేసుకున్నారు. సభ్యులు మొవ్వా సత్యనారాయణ, శాంతి హుమార్, సాంబశివరావు, పరిమి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.


భార్గవ్ మణిచంద్ర, జ్ఞానదివ్యను సత్కరిస్తున్న మానవత సంస్థ నిర్వాహకులు


శ్రీవివేకానంద విద్యామందిర్ హైస్కూలులో గురువులతో నాటి విద్యార్థులు

స్కూల్ డేస్.. హ్యాపీ డేస్

తెనాలి రూరల్ మండలం పెదరావూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం సోమవారం పట్టణంలోని గౌతమ్ గ్రాండ్ హోటల్లో సందడిగా సాగింది. 1986–87 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా ఒకటిగా చేరి స్కూలు రోజుల్ని గుర్తు చేసుకున్నారు. గాంధీనగర్‌లోని శ్రీవివేకానంద విద్యామందిర్ హైస్కూలులో 1997–98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా బుర్రిపాలెంరోడ్డులోని టీజీకే కల్యాణ మండపంలో కలుసుకున్నారు. విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. – తెనాలి


పెదరావూరు జెడ్పీ హైస్కూలులో నాటి పూర్వ విద్యార్థులు

చేతిలో పైకం.. కళ్లలో ఆనందం


జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రాజారావుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

తెనాలి అర్బన్: వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ తెనాలిలో సోమవారం కొనసాగింది. ఉదయం నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వికలాంగ, వితంతు, వృద్ధ పింఛన్లను పంపిణీ చేశారు. పట్టణంలోని లక్ష్మీనగర్ కాలనీ సచివాలయ పరిధిలోని కాటూరి రాజారావు అనారోగ్యంతో గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వలంటీర్ వి.సాయి రవిని ఆస్పత్రుకు వెళ్లి వృద్ధాప్య పింఛన్‌ను అందజేశారు. చినరావూరు–3 సచివాలయ పరిధిలోని వికలాంగుడు డి.చిరంజీవికి వలంటీర్ కె.అనిత వికలాంగ పింఛన్‌ను, గంగానమ్మపేట–1 సచివాలయ పరిధిలోని వేముల శ్రీదేవి దయానిస్ పింఛన్‌ను వలంటీర్ భువనకుమార్ అందజేశారు.

ముమ్మరంగా సురక్ష సర్వే


తెనాలి మహిళకు రక్త పరీక్ష చేస్తున్న సిబ్బంది

తెనాలి అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే తెనాలిలో విస్తృతంగా జరుగుతోంది. సోమవారం గంగానమ్మపేట, సాలిపేట, గాంధీనగర్, పాండురంగపేట సచివాలయాల పరిధిలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు. బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ వంటి టెస్టులను చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారిని గుర్తించి వారి వివరాల్ని యాప్‌లో నమోదు చేశారు. త్వరలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్టు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారిని అక్కడకు తీసుకువెళ్లి చికిత్స చేయించనున్నట్టు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.